www.kalamjyothi.com
కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం
15.09.2026

# కేసీఆర్ ఫాంహౌస్‌పై సమగ్ర విచారణ

- నెలాఖరుకు నివేదిక ఇవ్వాలని ఆదేశించాం
- ప్రభుత్వ భూమైతే పేదలకే పంచుతాం
- కల్వకుంట్ల కుటుంబానికే 439 ఎకరాలున్నాయి
- బాంబులు వేయడానికి నేనేమైనా బిన్ లాడెన్‌నా?
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



**కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 16) :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా ప్రకటించారు. బుధవారం సభలో మాట్లాడిన ఆయన, ఫామ్‌హౌస్ భూములపై విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్‌హౌస్ ఉందో లేదో పక్కాగా తేల్చాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందులో 388 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఆరోపణలు మిగతా 2 లో

# భారత్ మళ్లీ క్యాష్ ఎకానమీ?

## యూపీఐ ఛార్జీలతో రిటైలర్ల ఆందోళన



దేశంలో డిజిటల్ విప్లవానికి ఊపిరిపోసిన యూపీఐ లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం విధించనున్న తాజా ఛార్జీలు చిరువ్యాపారుల్లో తీవ్ర గుబులు రేపుతున్నాయి. అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) భారం వ్యాపార వర్గాల లాభాలను దెబ్బతీసేలా ఉండటంతో, డిజిటల్ చెల్లింపులను పక్కనబెట్టి మళ్లీ నగదు లావాదేవీల వైపే మొగ్గు చూపే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దసరా, దీపావళి వంటి పండుగల సీజన్ వేళ ఈ రుసుముల మోత వర్తకులను కలవరపెడుతుండగా, మరోసారి క్యాష్ ఎకానమీ రాజ్యమేలుతుందా? అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

2 లో..


కలంజ్యోతి ప్రతినిధి



- డిజిటల్ చెల్లింపుల నుంచి నగదు వైపు
- డిజిటల్ చెల్లింపుల నుంచి నగదు వైపు
- వ్యాపారులపైనే మర్చంట్ డిస్కౌంట్ భారం
- వ్యాపారులపైనే మర్చంట్ డిస్కౌంట్ భారం
- పండుగల సీజన్‌లో వ్యాపారాలపై ప్రభావం

## నీ ఆస్తులు.. మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో

# విచారణకు సిద్ధమా?



- కాలయాపన కోసమే కమిటీల డ్రామాలు
- ఆస్తుల పెరుగుదలపై తేల్చుకుందాం రా
- రేవంత్ కుటుంబానికి 308 ఎకరాలున్నాయి
- మాజీ మంత్రి హరీష్ రావు

**కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 16) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో తెచ్చిన భూభారతి వరకు జరిగిన భూ లావాదేవీలపై మిగతా 2 లో



## ఎండీఆర్ విధానాన్ని

# రద్దు చేయాలి

- చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా నిర్ణయమా?
- రూ. 2 వేలు దాటితేనే భారం ఏంటీ?
- యూపీఐ ఛార్జీలపై సుప్రీంకోర్టులో పిటిషన్

**కలంజ్యోతి, న్యూఢిల్లీ (సెప్టెంబర్ 16) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. రూ. 2,000 దాటిన మిగతా2లో..



## గిరిజనులను వంచించిన

# ఘనుడు కేసీఆర్

2లో..

సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్‌నాయక్



# గిరిజనులను వంచించిన ఘనుడు కేసీఆర్

**తెలంగాణ భవన్‌లో రవీంద్రనాయక్‌ను గెంటేశారు**

**సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్‌నాయక్**

**కలంజ్యోతి, చెన్నారావుపేట (సెప్టెంబర్ 16) :** ఉద్యమకారుడు, గిరిజన నేత రవీంద్ర నాయక్‌ను తెలంగాణ భవన్ ముందే మెడపట్టి గెంటేసి, బట్టలు చింపి అవమానించిన చరిత్ర కేసీఆర్‌దేనని సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ ధ్వజమెత్తారు. స్థానిక సొసైటీ ఆవరణలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. 1976లో గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత దివంగత ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను బీఆర్ఎస్ ఎలా అవమానించిందో ప్రజలు మరిచిపోలేదన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి కేసీఆర్ గిరిజనులకు తీవ్ర ద్రోహం చేశారని, ఐటీడీఏల ద్వారా అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు.


**ఇందిర జల వికాసంతో పొలాలకు సాగునీరు..**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన, ఆదివాసీల సమగ్ర వికాసానికి పెద్దపీట వేస్తోందని భూక్య గోపాల్ నాయక్ తెలిపారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే గిరిజనులు, పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ద్వారా వ్యవసాయ భూములకు సౌరశక్తి పంపు సెట్లతో సాగునీరు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత స్వయం ఉపాధి కోసం రూ. 3 లక్షల వరకు రుణాలు, రాయితీలు ఇస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో చెక్ డ్యామ్‌ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, అటవీ అనుమతుల సాధనతో పాటు తండాలలో విద్యుత్ వ్యవస్థ మెరుగుకు కొత్తగా 33/11 కేవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

**రూ. 10 లక్షల ఉచిత వైద్యం..**

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతితో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భూక్య గోపాల్ నాయక్ వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం ద్వారా ఏజెన్సీ ప్రాంత నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం చేరువైందన్నారు. ఇందిరా గాంధీ హయాంలోనే ప్రత్యేక నిధులు, రక్షణ చట్టాలు వచ్చాయని, కుల సంఘాల భవనాల పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య మైబు సింగ్ రాథోడ్, సర్పంచులు భూక్య బుజ్జి, సురేష్, బోడ రవి నాయక్, లావణ్య హనుమా నాయక్, జ్యోతి వెంకన్న, రాంచంద్రు నాయక్, లావుడ్యా చందు, బద్రి ఈర్య నాయక్, వీరా సింగ్, పత్తి రవి నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ ఈర్య నాయక్, చెరువుకొమ్ము తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య రవీందర్, నర్సింహా నాయక్, ఈర్య నాయక్, ఉపసర్పంచులు బానోత్ రమేష్‌నాయక్, కొర్ర మోహన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, నాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాదులనగర్‌లో విఘ్నేశ్వరునికి విశేష పూజలు



**గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి**

**వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తలారి హనుమంతు**

**కలంజ్యోతి, హత్నూర (సెప్టెంబర్ 16) :** పల్లె ప్రజలు, చిన్నారులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తలారి హనుమంతు ప్రార్థించారు. మండల పరిధిలోని సాదులనగర్ గ్రామంలో శ్రీ బోనమ్మ వినాయక కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి మండపంలో బుధవారం తలారి హనుమంతు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా సంప్రదాయబద్ధంగా గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, స్వామివారి కృపాకటాక్షాలు ఊరి ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# నీ ఆస్తులు.. మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?

▶▶ మొదటిపేజీ తరువాయి

సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు తాము సిద్ధమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ హయాంతో పాటు కాంగ్రెస్ పాలనలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాత విచారణ జరిపించాలని, ప్రభుత్వం కింద పనిచేసే అధికారులతో కాకుండా న్యాయవ్యవస్థతో విచారణకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని నిలదీశారు.

**కాలయాపన కోసమే కమిటీల డ్రామాలు..**

శాసనసభలో జరిగిన చర్చ ద్వారా 22ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భావిస్తే, ప్రజలను పక్కదారి పట్టించే సమాధానాలు ఇచ్చారని హరీశ్ రావు విమర్శించారు. యూఎల్‌సీ భూములకు కొత్త పాలసీ, లేఅవుట్లకు వారం రోజుల్లో వ్యవస్థ, జీవో 118కి హైపవర్ కమిటీ అంటూ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రకరకాల కొర్రీలు పెడుతున్న ముఖ్యమంత్రి, తన సొంత ఇంటి విషయంలో మాత్రం ఎలాంటి కమిటీలు లేకుండానే నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు.

**ఆస్తుల పెరుగుదలపై తేల్చుకుందాం రా..**

అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్, తనతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలపై నిరాధార ఆరోపణలు చేశారని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకుల ఆస్తులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుల ఆస్తులు గడిచిన కొద్ది కాలంలో ఏ విధంగా పెరిగాయో బహిరంగంగా తేల్చాలని డిమాండ్ చేశారు. రెండు పక్షాల ఆస్తుల చిట్టాపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇందుకు ముఖ్యమంత్రి ముందుకు రావాలని స్పష్టం చేశారు.

**రేవంత్ కుటుంబానికి 308 ఎకరాలున్నాయి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి 308 ఎకరాల భూమి ఉన్నట్లు తమకు ప్రాథమిక సమాచారం అందిందని హరీశ్ రావు వెల్లడించారు. రేవంత్ రెడ్డికి చెందిన భూముల పక్కనుంచే ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్, బుల్లెట్ రైలు ప్రాజెక్టు మార్గాలు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పరిసరాలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సీఎం కుటుంబానికి ఉన్న భూముల పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, త్వరలోనే అన్ని వివరాలను ప్రజల ముందు ఉంచుతామని హెచ్చరించారు.

# ఎండీఆర్ విధానాన్ని రద్దు చేయాలి

▶▶ మొదటిపేజీ తరువాయి

వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు విధిస్తూ కేంద్రం సెప్టెంబర్ 14న నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ నిబంధనలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ అంజన్ దత్తా సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

**చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా నిర్ణయమా?**

ప్రభుత్వం సరైన పారదర్శకత, ప్రజా సంప్రదింపులు లేకుండానే ఈ నిబంధనలను తీసుకొచ్చిందని పిటిషనర్ అంజన్ దత్తా ఆరోపించారు. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్2007లోని సెక్షన్ 10ఏ కింద తీసుకున్న చర్యల చట్టబద్ధతను న్యాయస్థానం ముందు ప్రశ్నించారు. తగిన విధానపరమైన ప్రక్రియను పాటించకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వ్యాపార వర్గాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**రూ. 2 వేలు దాటితేనే భారం..**

వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే రూ. 2,000 పైబడిన లావాదేవీలపై మాత్రమే 0.4 శాతం రుసుము వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. సాధారణ వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు యథావిధిగా పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయని వెల్లడించింది. రూ. 2,000 లోపు చెల్లింపులు, నెలకు రూ. 1 లక్ష లోపు యూపీఐ లావాదేవీలు స్వీకరించే చిన్న వ్యాపారులకు ఎండీఆర్ నుంచి మినహాయింపు కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది.

# భారత్ మళ్లీ క్యాష్ ఎకానమీ?

**కలంజ్యోతి, న్యూఢిల్లీ (సెప్టెంబర్ 16) :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానం వల్ల వ్యాపారులు డిజిటల్ లావాదేవీలను పక్కనపెట్టి మళ్లీ నగదు లావాదేవీల వైపు మొగ్గు చూపే ప్రమాదం ఉందని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (రాయ్) సీఈవో కుమార్ రాజగోపాలన్ ఆందోళన వ్యక్తం చేశారు. రూ. 2,000 దాటిన యూపీఐ వ్యాపార చెల్లింపులపై అక్టోబర్ 15 నుంచి ఈ రుసుము అమల్లోకి రానుంది. ఈ అదనపు భారం చిన్న వ్యాపారులపై పడుతుందని, ఫలితంగా డిజిటల్ ఎకానమీ మందగించి క్యాష్ ఎకానమీ పెరిగే అవకాశముందని హెచ్చరించారు.

వ్యాపారులపైనే మర్చంట్ డిస్కౌంట్ భారం కొత్త విధానం ప్రకారం ఈ ఛార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే వర్తిస్తాయని, వినియోగదారులపై ఎలాంటి భారం ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ బదిలీలు, వ్యాపారులకు చేసే రూ. 2,000 లోపు చెల్లింపులు, నెలకు రూ. లక్ష లోపు స్వీకరించే చిన్న దుకాణదారులకు పూర్తి మినహాయింపునిచ్చింది. రూ. 2,000 దాటిన చెల్లింపులపై 0.4 శాతం రుసుము విధించనుండగా, లావాదేవీల ఆధారంగా గరిష్టంగా రూ. 300 పరిమితి విధించారు. దేశవ్యాప్తంగా 96 శాతం వ్యాపార లావాదేవీలకు ఈ ఛార్జీల నుంచి రక్షణ ఉంటుందని కేంద్రం పేర్కొంది. పండుగల సీజన్‌లో వ్యాపారాలపై ప్రభావం దసరా, దీపావళి వంటి కీలక పండుగల వేళ కొత్త ఛార్జీలను తీసుకురావడంపై వ్యాపార వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అమ్మకాలు భారీగా పెరిగే సమయంలో ఈ అదనపు రుసుము లాభాలపై దెబ్బకొడుతుందని చిరు వ్యాపారులు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో వర్తకులు ఈ భారాన్ని పరోక్షంగా కొనుగోలుదారులపైకి నెట్టే ప్రమాదం ఉందని, లేదా ఆన్‌లైన్ బదులుగా కచ్చితంగా నగదు ఇవ్వాలనే నిబంధనలు పెట్టే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల మౌలిక వసతుల నిర్వహణ కోసమే ఈ విధానమని అధికారులు సమర్థిస్తున్నారు.

# కేసీఆర్ ఫాంహౌస్‌పై సమగ్ర విచారణ

▶▶ మొదటిపేజీ తరువాయి

ఉన్నాయని, ఈ నిజాన్ని కేసీఆర్ ఎందుకు దాచిపెట్టారో చెప్పాలని నిలదీశారు. అధికారుల విచారణలో అది ప్రభుత్వ భూమిగా తేలితే వెంటనే స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేస్తామని సభలో తేల్చిచెప్పారు.

**కల్వకుంట్ల కుటుంబానికే 439 ఎకరాలు..**

రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉన్నట్లు రేవంత్ రెడ్డి సభాముఖంగా వివరించారు. సిద్దిపేటలో కేసీఆర్ కుటుంబానికి 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు లెక్కలు బయటపెట్టారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉన్నట్లు ఆధారాలతో సహా వివరించారు.

**బాంబులు వేయడానికి బిన్ లాడెన్‌నా?**

కేటీఆర్ జన్వాడ ఫామ్‌హౌస్‌పై తాను బాంబులు వేయడానికి ఒసామా బిన్ లాడెన్‌ను కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఎద్దేవా చేశారు. చట్టప్రకారమే అన్ని అంశాలపైనా విచారణ సాగుతుందని తేల్చిచెప్పారు. మరోవైపు ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణ సమస్యను త్వరలోనే పరిష్కరించి, ఇబ్బందులు పడుతున్న 9,500 మంది బాధితులకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు.

కలం జ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం 17.09.2026
www.kalamjyothi.com



# క్షయ నిర్మూలనకు ఉమ్మడి కార్యాచరణ

**సామాజిక బాధ్యతగా టీబీని నిర్మూలించాలి**

**డీఆర్వో రాథోడ్ రమేష్**




**కలంజ్యోతి, నిర్మల్ (సెప్టెంబర్ 16) :** వైద్యారోగ్య శాఖతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దగలమని జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్ స్పష్టం చేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులకు బుధవారం అవగాహన, దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. టీబీ వ్యాధిని కేవలం వైద్య సమస్యగా చూడకుండా సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారిని ముందస్తుగా గుర్తించి పరీక్షలు చేయించాలన్నారు. బాధితులకు ఉచిత వైద్యం, మందులు క్రమం తప్పకుండా అందేలా చూడాలని, కుటుంబ సభ్యులకు స్క్రీనింగ్ నిర్వహించి రోగులకు పోషకాహార సహాయం అందించాలని సూచించారు.

**పరీక్షలు చేయించుకోవాలి..**

నిక్షయ్ మిత్రల ద్వారా టీబీ రోగులకు పోషకాహారం, సామాజిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ పిలుపునిచ్చారు. వ్యాధిపై ప్రజల్లో ఉన్న భయాలు, వివక్షను రూపుమాపేందుకు పల్లెలు, పట్టణాల్లో ప్రచారం విస్తృతం చేయాలన్నారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశ్రయించేలా ప్రజలను ప్రోత్సహించాలని, సమాజం బాధితులకు అండగా నిలవాలని కోరారు.



## గణనాథుడి సన్నిధిలో

# మహా అన్నదానం

**ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి**

**శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్**

**కలంజ్యోతి, చెన్నారావుపేట (సెప్టెంబర్ 16) :** గణపతి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఉత్సవ నిర్వాహకులు నాంపెల్లి రాణి సందీప్ ఆకాంక్షించారు. పాత మగ్గంపురం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విందులో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఐకమత్యం, సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

**భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన గ్రామస్తులు..**

అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు యువకులు పెద్ద సంఖ్యలో పాలుపంచుకుని సేవలందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నాంపెల్లి సందీప్, సంగెపు దేవేందర్, నాంపెల్లి నంబూద్రిపాద్, యాకన్న, జనార్దన్, సంపత్, నాంపెల్లి కుమార్, దిలీప్, దినేష్, రాములు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దినోత్సవానికి సర్వం సిద్ధం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న చైర్మన్**

**కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (సెప్టెంబర్ 16) :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటలకు అధికారిక కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకలకు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రజాపాలన, ప్రభుత్వ సంక్షేమ ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని



రూపొందించామని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

**నేడు జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్**

ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికార యంత్రాంగం పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.



# హెడ్‌క్వార్టర్స్‌లో ఎస్పీ ప్రత్యేక పూజలు

**శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి**

**ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్**

**కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (సెప్టెంబర్ 16) :** వినాయక చవితి వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పాత పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమకు బుధవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణను స్వయంగా ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భార్య ముక్కు కొరికేసిన భర్త



**కాపురానికి రావట్లేదని దాడి**

**కలంజ్యోతి, మంచిర్యాల (సెప్టెంబర్ 16) :** భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదంలో ఆగ్రహంతో ఊగిపోయిన భర్త, భార్య ముక్కు కొరికి తీవ్రంగా గాయపరిచిన అమానుష ఘటన కొటపల్లి మండలంలో చోటుచేసుకుంది. మణిచందర్, మమత దంపతులకు ఎనిమిదేళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా కుటుంబ కలహాల కారణంగా పుట్టింట్లోనే ఉంటున్న భార్యను కాపురానికి తీసుకెళ్లేందుకు మణిచందర్ అత్తవారింటికి వెళ్లాడు. అక్కడ జరిగిన ఘర్షణలో భార్యపై విచక్షణారహితంగా దాడి చేసి ముక్కు కొరికేశాడు. రక్తస్రావంతో ముక్కు భాగం తీవ్రంగా దెబ్బతిన్న బాధితురాలికి స్థానికులు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

కలం జ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం 17.09.2026
www.kalamjyothi.com


# 22ఏ భూములకు విముక్తి కల్పిస్తాం

- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తాం
- నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం
- భూదోపిడీ ఆలోచనలతోనే ధరణి పుట్టింది
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 16) :** రిజిస్ట్రేషన్ల నిషేధిత జాబితా అయిన 22ఏ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు.

22ఏ సమస్యల్లో దాదాపు 12 రకాల అంశాలను గుర్తించినట్లు వెల్లడించారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలోనే కొత్త విధానం తీసుకొస్తామన్నారు. అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారం రోజుల్లో పరిష్కరిస్తామని, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లను కూడా వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

**నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం..**

వ్యక్తిగత ప్రైవేట్ భూములు పొరపాటున 22ఏ జాబితాలో చేరితే వాటిని కలెక్టర్లు, ఆర్డీవోలు వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇందుకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం గతంలో జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములను, ప్రభుత్వ వేలంలో కొనుగోలు చేసిన భూములతో పాటు బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు.

**భూదోపిడీ ఆలోచనలతోనే ధరణి పుట్టింది..**

నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి రాష్ట్రంలోని విలువైన భూములపై పడిందని, ఆ భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి వ్యవస్థ పుట్టిందని ముఖ్యమంత్రి విమర్శించారు. కేసీఆర్, అప్పటి సీఎస్ సోమేష్ కుమార్ కలిసి ధరణిని రూపొందించారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందంటూ చేస్తున్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనని, హైకోర్టు ఆదేశాలకు లోబడి నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని వివరించారు.



# విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి

## బుజ్జగింపు రాజకీయాలతోనే పక్కన పెట్టారు

**బీజేపీ రాష్ట్ర నేత రావుల రాంనాథ్**

**కలంజ్యోతి, నిర్మల్ (సెప్టెంబర్ 16) :** ఓట్ల కోసం, బుజ్జగింపు రాజకీయాల కోసమే గత ప్రభుత్వాలు సెప్టెంబర్ 17 వేడుకలను నిర్వహించకుండా నిర్లక్ష్యం చేశాయని బీజేపీ రాష్ట్ర నేత రావుల రాంనాథ్ విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సెప్టెంబర్ 17ను విముక్తి దినంగా, ప్రజల నిజమైన స్వాతంత్ర్య దినంగా అధికారికంగా గుర్తించాలని పలు మార్లు ఉద్యమించినా ఫలితం లేకపోయిందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డీఆర్వో రాథోడ్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు.

**తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు..**

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందిన నేపథ్యంలో, అందులో భాగమైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో వేడుకలు జరుపుకుంటున్నా ఇక్కడ జరపకపోవడం శోచనీయమని రావుల రాంనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల రాజకీయాల కోసం పాలకులు తెలంగాణ ఆత్మగౌరవాన్నే తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడిశెట్టి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ రమేష్ బుర్ర, కౌన్సిలర్ ధర్మాజీ ఈశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు తోకల అనిల్, నాయకులు విజయ్ కుమార్, దీక్షిత్ రెడ్డి పాల్గొన్నారు.



# వైపర్ కళాశాలలో గణనాథుడి నిమజ్జనం

## సంప్రదాయాలను కాపాడాలి

**వైపర్ ప్రిన్సిపాల్ రమేష్**

**కలంజ్యోతి, నర్సాపూర్ (సెప్టెంబర్ 16) :** సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (వైపర్) ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు. కళాశాలలో వినాయక చవితి పురస్కరించుకుని మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం విద్యార్థుల ఆటపాటల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.

**పోటీపడి లడ్డూలు దక్కించుకున్న విద్యార్థులు..**

నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఒక లడ్డూను రూ. 20,500లకు దక్కించుకోగా, నాల్గవ సంవత్సరం విద్యార్థి కార్తీక్ మరో లడ్డూను రూ. 18,000లకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌వోడీలు డాక్టర్ రాజేంద్రప్రసాద్, కె. వనిత, అధ్యాపకులు సూర్యం, సాయి కృప రాజ్, కల్చరల్ ఇన్‌చార్జ్ రమ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలలకు దసరా సెలవులు ఖరారు

## అక్టోబర్ 10 నుంచి సెలవులు

**కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 16) :** రాష్ట్రంలోని పాఠశాలలకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1 (ఎస్ఏ 1) పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవులను పాఠశాల విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఎస్ఏ 1 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు ముగిసిన మరుసటి రోజు నుంచే అంటే అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉంటాయని వెల్లడించింది.

**తరగతుల వారీగా వేర్వేరు సమయాలు**

పరీక్షల నిర్వహణలో సౌలభ్యం కోసం వివిధ తరగతులకు వేర్వేరు సమయాలను అధికారులు ఖరారు చేశారు. 1 నుంచి 5వ తరగతి వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, 6, 8వ తరగతులకు ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, 7వ తరగతికి మధ్యాహ్నం 1:15 నుంచి సాయంత్రం 4:00 వరకు పరీక్షలు జరుగుతాయి. 9వ తరగతికి మధ్యాహ్నం 1:15 నుంచి 4:15 వరకు, 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పూర్తిస్థాయి టైమ్‌టేబుల్ ఆధారంగా సన్నద్ధం కావాలని విద్యాశాఖ సూచించింది.



కలం జ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం 17.09.2026
www.kalamjyothi.com
Cinima

# స్పెషల్ సాంగ్‌లో డింపుల్..

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న ఆదర్శ కుటుంబం చిత్రంలో ఓ ప్రత్యేక గీతం అలరించనుంది. అక్టోబర్ 2న విడుదల కానున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి కథానాయికగా, నారా రోహిత్, నివేథా పేతురాజ్, యువినా పార్థవి, రాజ్ ప్రైవల్ ముఖ్య పాత్రల్లో నటిస్తుండగా, తాజా సమాచారం ప్రకారం రాబోయే స్పెషల్ సాంగ్‌లో బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతితో పాటు నివేథా పేతురాజ్ సందడి చేయనున్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

